# అబ్రాహాము - విశ్వాసులకు తండ్రి

పిల్లలకు బోధించేవారు F lb ని తప్పక చదవాలి.

**ప్రార్థన :** ప్రియమైన పరలోకపు తండ్రీ నా సంఘంలోని వారందరు అబ్రాహామువలె విశ్వాసంలో ఎదగడానికి ఈ పాఠం సహాయపడేలా చేయి. అప్పుడు వారు కేవలం వినేవారుగా ఉండకుండా నీ వాక్యం విని దాని ప్రకారంచేసే వారుగా ఉంటారు. మేము నమ్మే విషయాలను ఆచరణలో పెట్టడానికి మాకు సహాయంచేయి. యేసు పేరట వేడుకొంటున్నాం. ఆమెన్".

1. **దేవుని వాక్యం మరియు ప్రార్థనతో మీ మనసును మరియు హృదయాన్ని సిద్ధపర్చుకోండి**

యాకోబు 1:22ను **కంఠస్థం చేయండి.**

అబ్రాహాము జీవితం నుండి **నేర్చుకోండి.**

- విశ్వాస విషయంలో అబ్రాహాము మనకు మాదిరి అని పౌలు గలతి 3:6-9లో చెప్పిన విషయాన్ని గమనించండి. మన వలెనే అబ్రాహాముకూ బలహీనతలున్నాయి. అబ్రాహాము కూడ పొరపాట్లు చేశాడు. అయినా అతని సంతానాన్ని ఆకాశంలోని నక్షత్రాలవలె విస్తరింపజేస్తానని దేవుడు చెప్పినప్పుడు అతడు నమ్మాడు. దేవుడతని విశ్వాసాన్ని చూసి అతన్ని నీతిమంతుడని అన్నాడు. ఆది.కా. 15:1-6. మనంకూడ దేవుని వాగ్దానాలను నమ్మి వేలాదిమంది అవిశ్వాసులు అబ్రాహామువలె విశ్వసించి అతనికి ఆత్మీయ పుత్రులు కావడానికి మన వంతు పాత్రను మనం నిర్వహించాలి.

ఆదికాండములో క్రింది విషయాలు **కనుగొనండి....**

- ఆది.కా. 12:2-3లో దేవుడు అబ్రాముకు చేసిన వాగ్దానమేమిటో చూడండి (అప్పటికింకా దేవుడతని పేరును అబ్రాహాముగా మార్చలేదు. ఆది.కా. 17:5)
- ఆది.కా. 15:1-6లో దేవుడు అబ్రాహామును నీతిమంతుడుగా ఎంచడానికి అబ్రాహాము నమ్మిన విషయమేమిటో చూడండి.
- 15:7-21లో దేవుడు తన వాగ్దానాన్ని గూర్చిన నిశ్చయతను అబ్రాహాముకెలా కలిగించాడో చూడండి. కేవలం అబ్రాహాము అర్పించిన బలి మరియు పక్షులు రాకుండా వాటిని తోలివేయడానికి అతడు చేసిన ప్రయత్నమే ఆ వాగ్దానాన్ని నిర్ధారించిందా? (జవాబు : అన్ని విషయాలు దేవుని స్వాధీనంలో ఉన్నాయి).
- 16:1-16లో దేవుని వాగ్ధానాన్ని నెరవేర్చడానికి అబ్రాహాము తన ఇష్టానుసారంగా చేసిన స్వంత ప్రయత్నమేమిటో చూడండి.
- అబ్రాహాము యొక్క విశ్వాసం అతని అన్న కుమారుడైన లోతును మరియు అతని కుమార్తెలను ఎలా కాపాడిండో 18:1 నుండి 19:29 వరకున్న వాక్యభాగంలో చూడండి.
- 22:1-18లో దేవుడు అబ్రాహాము విశ్వాసాన్ని ఎలా పరీక్షించాడో మరియు అబ్రాహాము దేవుని నమ్మినందున ఆయన ఏం వాగ్దానము చేశాడో (విశ్వాసులందరికి) చూడండి.



దేవుడు మనకు విశ్వాసాన్ని ఎలా అందించాడు? మీ స్వంత విశ్వాసం మీకెక్కడి నుండి వచ్చిందో ఒక్క నిముషం ఆలోచించండి. స్నేహితుల సాక్ష్యం విన్నప్పుడా? దేవుని వాక్యం విన్నప్పుడా? కలలో లేక దర్శనమో చూడడం వల్లనా? హృదయంలో పరిశుద్ధాత్ముడు కలిగించే స్థిరమైన ప్రశాంతత వల్లనా? ప్రార్థన వల్లనా? యేసు నామంలో అద్భుతంగా జరిగిన స్వస్థత కార్యం చూడడం వల్లనా?

**2. మీ జత పనివారితో కలసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకోండి.**

మీ సంఘంలోని విశ్వాసులలో ఎవరైనా బలహీన విశ్వాసంతో పోరాడుతున్నారా? అలాగైతే వెళ్ళి దర్శించండి. వారికి అబ్రాహామును గూర్చి చెప్పండి.

మీరెందుకు దేవున్ని నమ్ముతున్నారో వివరిస్తూ మీ సాక్ష్యాన్ని వినిపించండి. అవసరతలో ఉన్న పొరుగువారికి సహాయపడడం ద్వారా మీకు దేవుడిచ్చిన విశ్వాసాన్ని ప్రదర్శించండి.

బలహీనమైన విశ్వాసం కలిగిపోరాడుతున్న వారికొరకు ప్రార్థించండి.

వారి ఇండ్లలో మీ ఆరాధనా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మీరు వారిని ప్రోత్సహించవచ్చు.

**3. మీ జత పనివారితో కలసి ఆరాధన సమయం కొరకు సిద్ధపడండి.**

విశ్వాసుల అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను **ఎన్నుకోండి.**

అబ్రాహాము కథ చెప్పండి లేదా కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా **ప్రదర్శించండి.**

క్రింది సత్యాలను **వివరించండి :**

- తన బంధువులను విడిచిపెట్టి మరియు అన్య దేశమునకు వెళ్ళమని దేవుడు అబ్రాహాముతో చెప్పెను. విశ్వాసముతో అతను లోబడెను. తన భార్యను, సేవకులను తీసికొని వందలకొలది మైళ్ళు ప్రయాణము చేసెను.
- ఆ దేశంలో కూడ దేవుడు అబ్రాహాముతో మాట్లాడాడు మరియు అతని సంతానాన్ని విస్తరింపజేస్తానని వాగ్దానం చేశాడు. అబ్రాహాము దేవుని వాగ్దానాన్ని నమ్మాడు దేవుడావిశ్వాసాన్ని నీతిగా ఎంచాడు.
- అబ్రాహాము సంతానం ద్వారా ఈ లోకంలోని జనాంగాలన్నింటిని ఆశీర్వదిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు.
- అబ్రాహాముకు పిల్లలు లేరు. అతని తదనంతరం వారసుడు అతనికి లేడు గనుక ఆ వాగ్దానాలన్ని ఎలా నెరవేరుతాయో అబ్రాహాముకు తెలియదు.
- ఒక బలిని అర్పించడానికి సిద్ధపర్చుమని దేవుడు అబ్రాహాముకు చెప్పాడు. దేవుడు మానవులతో ఎప్పుడు నిబంధన చేసినా దానిని స్థిరపర్చడానికి బలి అర్పించవల్సి వచ్చింది. ప్రభురాత్రి భోజనం ఆయన రక్తంతో చేసిన నిబంధన అని యేసు చెప్పాడు.
- బలిగా అర్పించబడిన జంతువు దగ్గరకు రాబందులు రాకుండా అబ్రాహాము వాటిని తోలివేశాడు. కాని కొంత సేపటికి అలిసి నిద్రపోయాడు. ఆ అర్పణ మధ్య నుండి దేవుడు నడిచివెళ్తున్నట్టుగా అతడు దర్శనం చూశాడు.
- కేవలం దేవుడు మాత్రమే తన వాగ్దానాన్ని నెరవేరుస్తాడని అప్పటికి అబ్రాహామింకా గ్రహించలేదు.
- తర్వాత అతని భార్యయైన శారా తన దాసియైన హాగరు ద్వారా సంతానాన్ని పొందమని అబ్రాహాముకు సూచించింది.
- అబ్రాహాము అవివేకంగా చేసిన ఆ స్వంత ప్రయత్నం ఎంతో విషాదాన్ని తీసుకొని వచ్చింది. హాగరుకు కలిగిన సంతానం ఆ తర్వాత ఇస్లాం మతాన్ని స్థాపించడం జరిగింది.
- అబ్రాహాముకు నూరేళ్ళ వయస్సు వచ్చినప్పుడు అతని భార్యయైన శారా అతనికి కుమారున్ని కనినప్పుడు దేవుడు తనకు కొడుకునిస్తానన్న వాగ్దానం నెరవేరడం అబ్రాహాము చూడగలిగాడు. శారాకు ఇస్సాకు జన్మించడమనేది అబ్రాహాము అర్పించిన బలివల్లనో లేదా అతడు చేసిన ప్రయత్నం వల్లనో కాదు గాని కేవలం దేవుని శక్తివల్లనే జరిగింది.

- **గమనిక :** విశ్వాసులు ఎవరైనా ముస్లిం వారితో కలిసి జీవిస్తున్నట్టయితే, అబ్రాహాముకు ఇద్దరు కుమారులని వివరించండి. అతని మొదటి కుమారుడు శారా దాసియైన హాగరుకు జన్మించాడు. అతని పేరు ఇష్మాయేలు. అతడే అరబ్బీయుల మూల పురుషుడు. అయితే దేవుడు అబ్రాహాముకు అతని భార్య ద్వారా ఇస్తానన్న వారసుడు ఇష్మాయేలు కాదు.
- అబ్రాహాము యొక్క రెండవ కుమారుడు అతని భార్యయైన శారాకు జన్మించాడు. అతని పేరు ఇస్సాకు యూదుల మూలపురుషుడతడు. దేవుని వాగ్దానాలు ఇస్సాకు మరియు యూదుల ద్వారా ఈ లోకమంతటికీ ఆశీర్వాదాలను తెస్తాయని దేవుడు అబ్రాహాముకు బయలు పర్చాడు.
- యేసు జన్మించినప్పుడు ఆయన యూదుడు మరియు ఇస్సాకు సంతానం కాబట్టి, ఎవరైతే యేసునందు విశ్వాస ముంచుతారో వారందరికీ అబ్రాహాము కివ్వబడిన వాగ్దానాలు, ఆశీర్వాదాలనిస్తాయి. ముస్లిములు కూడా యేసునందు విశ్వాసముంచ వల్సిందే.

**పిల్లలు** తాము సిద్ధపర్చుకొన్న కార్యక్రమాలను ప్రదర్శించాలి.

సాక్ష్యాలనివ్వమని కోరండి.

- నూతన విశ్వాసుల జీవితాలను దేవునిశక్తి ఎలా మార్చింది?
- దేవుడు ప్రార్థనలకు ఏ విధంగా జవాబిచ్చాడు? లేదా దేవుడు తన వాగ్దానాలను ఏ విధంగా నెరవేర్చాడు?

**ప్రభు రాత్రి భోజనం** పరిచయం చేయడానికి ఆది.కా. 15లో అబ్రాహాము ఏ విధంగా బలి అర్పించాడో దేవుడు తన సన్నిధిని ఏ విధంగా చూపించాడో క్లుప్తంగా వివరించండి. దేవుడు తన వాగ్దానాలను బల్యర్పణ ద్వారా నిర్ధారిస్తాడని వివరించండి. బల్యర్పణ వద్ద నుండి అబ్రాహాము రాబందులను తోలివేశాడు. యేసు చెప్పిన ఉపమానాలలో పక్షులు సాతాను క్రియలకు పోలికగా వాడబడ్డాయి. బల్యర్పణలే దేవునికి ఎంతో ప్రాముఖ్యమైనవి. దేవున్ని ఘనపర్చడానికి మనం వాటిని గౌరవించాలి. ముందు మనం క్రీస్తు శరీరంలో పాలుపుచ్చుకొంటాం గనుక ప్రభురాత్రి భోజనం ఆచరించక ముందు సాతాను యొక్క “పక్షులను” తోలివేయడానికి మన పాపాలను ఒప్పుకొంటాం.

**కవిత :** “విశ్వాసానికి శత్రువు”

“అనేకులు నరకానికి రావాలని ఆశిస్తున్నారు”
అని ఆకలిగొన్న రాకాసి గర్జిస్తుంది!
కొంత మంది ఎంత దుష్టులుగా ఉండగలరో
నరకంలోని దయ్యాలు చూడాలని అది ఆశిస్తుంది.
అది సత్యాన్ని ద్వేషిస్తుంది. అయినా,
“మా అబద్ధాలను తినాలని కోరుకోకపోతే
సగం మంది కూడా మా మోసం వలలో చిక్కుకోరని” ఒప్పుకొంటుంది.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా ఏర్పడి ఒకరికొకరు సూచనలివ్వండి, ఒకరికొరకొకరు ప్రార్థించండి మరియు ప్రణాళికలు రూపొందించుకొండి.

**కంఠత వాక్యం :** ఎఫెసి 2:8–10.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net